మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

### మాజీ జాతీయ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 13 ప్రభాతవార్త:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ప్రతి గ్రామీణ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని మాజీ జాతీయ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి తెలిపారు. జిల్లా కేంద్రంలో మంగళవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో మహజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా పూర్వ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జాతీయ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. మోడీ 9 సంవత్సరాల పరిపాలన విజయోత్సవాలను, పథకాలను ప్రతిశక్తి కేంద్రంలో పోలింగ్ బూతుల్లో కార్యకర్తలకు, అట్టడుగు బలహీన వర్గాలకు వివరించాలన్నారు. పూర్వ కార్యకర్తలు, వారి అనుభవం, సలహాలు పార్టీకి పునాదులుగా నిలుస్తాయన్నారు. తెలంగాణ బీజేపీ జెండా ఎగురవేయడానికి ప్రతి కార్యకర్త క్రియశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తల్లోజు ఆచారిని ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీపాచారి, అసెంబ్లీ మండల అధ్యక్షులు, వివిధ మోర్చ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జాతీయ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

## స్వరాష్ట్రంలో మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం..!

### పకడ్బందీగా షీటీమ్స్, రక్షణ చట్టాలు ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

### శిల్పారామంలో మహిళా సంక్షేమ దినోత్సవం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 13 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఆడపిల్లలకు ప్రాధాన్యత పెరిగిందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సమాజంలో ఆడ,మగా తేడా లేదని, అందరూ సమానమన్నారు. తమ ప్రభుత్వం మహిళల్లో ధైర్యం, విశ్వాసాన్ని, భరోసాను కల్పించిందని, మహిళా సంక్షేమంలో భాగంగా అనేక పథకాలను అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా మహిళల సంక్షేమంలో భాగంగా పౌష్టికాహారం, పిల్లలకు బాలామృతం, స్కానింగ్ సెంటర్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, వివిధ పథకాల కింద పట్టాలను మహిళల పేరు మీద ఇస్తున్నామని, అంగన్‌వాడి వర్కర్లను టీచర్లుగా మార్చామని, ఆయాలను హెల్పర్లుగా నియమించి వారి గౌరవంతో పాటు, గౌరవ వేతనాన్ని కూడా పెంచామని, మహిళల కోసం షీటీమ్స్,రక్షణ చట్టాలను ఏర్పాటు చేయడమే కాకుండా, వాటిని కఠినంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహబూబ్‌నగర్‌లోని శిల్పారామంలో నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకముందు మహబూబ్‌నగర్‌లో 14 రోజులకు ఒకసారి తాగునీరు వచ్చేదని, నీటికోసం మహిళలు పడ్డ కష్టాలు మరువలేనివని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు 200 రూపాయల పెన్షన్ వస్తే ఇప్పుడు 2 వేలరూపాయలు ఇస్తున్నామని, అలాగే వికలాంగులకు ఇస్తున్న 3 వేలను రూ. 4016లకు పెంచామని, వితంతువులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తున్నామని, దేశంలో ఎవరు ఇంత మొత్తంలో పెన్షన్లు ఇచ్చినవారు లేరని, ఇది ఇండియాలోనే మొట్టమొదటిసారి ఇంత మొత్తంలో పెన్షన్ ఇస్తున్నట్లు తెలిపారు. సమాజంలో 99 శాతం ఆడపిల్లలే తల్లిదండ్రులను బ్రతికించుకుంటున్నారని, ఆడపిల్ల దైవంతో సమానమని అన్నారు. తల్లి బిడ్డను కనేందుకు ఎన్ని కష్టాలు పడిందో తర్వాత కూడా అన్ని కష్టాలు పడుతుందని, అలాంటి తల్లుల కోసం తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో మార్పులు తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. మహిళల కోసం మరిన్ని పథకాలను అమలు చేసి వారి సంక్షేమానికి కృషిచేస్తామని మంత్రి తెలిపారు. జిల్లాకలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దిఉత్సవాలలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా మహిళలకు పథకాలను అందించడంలో చేయూ తనివ్వాలని, ముఖ్యంగా పౌష్టికాహారం, ఐరన్, ఫోలిక్ ఆసిడ్‌టాబ్లెట్లు, కెసిఆర్‌కిట్ ఇస్తున్నామని ఈరోజు నుండి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ జిల్లాలో ప్రారంభిస్తున్నామని, తొమ్మిది రకాల వస్తు వులను కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ఇవ్వనున్నా మని, మహిళలపై అత్యాచారాలు - మిగతా3లో..


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న మంత్రి

## ముగిసిన దయాకర్‌రెడ్డి ప్రస్థానం..

- మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి కన్నుమూత..
- పాడెమోసిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు..
- మూడు సార్లు ఎమ్మెల్యేగా సేవలు..
- శోకసంద్రంలో పర్కాపురం
- వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు, వివిధ పార్టీల రాజకీయ నేతలు..
- నివాళులర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, చిన్నచింతకుంట, జూన్ 13, ప్రభాతవార్త :** కొత్తకోట దయాకర్ రెడ్డి అనారోగ్యంతో కన్నుమూశారు. హైదరాబాదలోని ఏఐజీ దవాఖానలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. కొంతకాలం కిందట ఆరోగ్యం క్షీణించగా చికిత్స పొంది కొన్నిరోజులు ఆయన స్వస్థలం మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం పర్కాపురం గ్రామంలో విశ్రాంతి తీసుకున్నారు. ఇటీవల తిరిగిఆరోగ్యం మళ్లీ క్షీణించడంతో ఏఐజీ దవా ఖానలో చేరగా చికిత్స పొందుతూ మంగళవారం కాలం చేశారు. దయాకర్‌రెడ్డి మరణవార్త విన్న ఉమ్మడి జిల్లా నేతలే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలువురు రాజకీయ ప్రముఖులు పర్కాపురం చేరుకొని ఆయన పార్థీవదేహానికి నివాళులర్పించారు. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబసభ్యులను ఓదార్చి దయాకర్‌రెడ్డి పాడె మోశారు. ఈసందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ టీడీపీ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సమర్ధవంతుడైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. మంచి మిత్రుడిని కోల్పోయానని టీపీసీసీఅధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఎక్సైజ్‌శాఖ మంత్రి మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రాజేందర్ రెడ్డి, ఆల, దయాకర్‌రెడ్డి పార్థీవదేహానికి నివాళులర్పించారు.

**వ్యక్తిగత జీవితం..** దయాకర్ రెడ్డి పాత నారాయణపేట జిల్లా, నర్వ మండలం, పర్కా పూర్ గ్రామంలో 1958 ఆగస్టు18న జన్మించారు. బీఎస్సీ డిగ్రీ పూర్తి చేశాడు. సతీమణి సీత ఇద్దరు కుమారులు సిద్ధార్థ్, కార్తీక్ ఉన్నారు.

**పలువురు ప్రముఖుల సంతాపం..**
దయాకర్‌రెడ్డి ఎన్‌టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని తరచూ చెబుతుండేవారు. 1989లో టీడీపీ నుంచి అమరచింత నియోజకవర్గం నుంచి పోటీ చేసి సమీప కాంగ్రెస్ అభ్యర్థి వీరారెడ్డి చేతలో 6751 ఓట్ల తేడాతో ఓడిపోయారు. టీడీపీ నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అమరచింత నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి వీరారెడ్డిపై ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం టీడీపీ నుంచి 2009లో మక్తల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై విజయం సాధించారు. దయాకర్‌రెడ్డి సతీమణి సీత కూడా 2002లో జెడ్పీ చైర్‌పర్సన్‌గా టీడీపీ నుంచి పని చేశారు. 2009లో దేవరకద్ర నుంచి ఎమ్మెల్యే గా గెలిచారు. 2004లో ఓటమి చవిచూసినా 2009లో మక్తల్ నియోజకవర్గం నుంచి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై విజయం సాధించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక 2014, 2018లో పోటీ చేసి ఓటమిపాలయ్యారు. కొత్తకోట దయాకర్ రెడ్డి మూడు సార్లు ఎమ్మెల్యేగా జిల్లాకు ఎన్నో సేవలు చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. మొదటి నుంచి కూడా టీడీపీలో దయాకర్‌రెడ్డి దంపతులకు మంచి పట్టు ఉన్నది. రాష్ట్ర విభజన అనంతరం కూడా టీడీపీలోనే కొనసాగడం విశేషం.


దయాకర్‌రెడ్డి పార్థీవదేహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు


సీతా దయాకర్‌రెడ్డిని పరామర్శిస్తున్న డికె అరుణ


దయాకర్‌రెడ్డి పార్థీవదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు

**తమ నేతను కడసారి చూసేందుకు తరలివచ్చిన అభిమానులు**
మాజీ ఎమ్మెల్యే పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన మంత్రులు, ఎమ్మెల్యే, మాజీ ఎంపి టిడిపి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి అనారోగ్యంతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలియగానే ఆయన అభిమానులు ఆయన సొంత గ్రామమైన చిన్నచింతకుంట మండలంలోని పర్కాపూర్ గ్రామానికి భారీగా తరలివచ్చారు. ఉదయం 11 గం.లకు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి పార్థీవ దేహాన్ని ఉంచారు. తమనేతను కడసారి చూసేందుకు అభిమానులు పోటీపడ్డారు. దేవరకద్ర మక్తల్ నియోజకవర్గాలతో పాటు ఉమ్మడి జిల్లాలోని ప్రాంతాల నుంచి పలుపార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు తరలి రావడంతో జన సందోహం నెలకొంది. రాజకీయ అనుభవంతో పాటు నిక్కార్చైన మనస్తత్వంతో విలువలతో కూడిన రాజకీయం చేస్తూ ప్రజాసేవ ధ్యేయంగా పనిచేసిన మహానేత ఇక లేరని, ఇలాంటి నేత ప్రస్తుత రాజకీయాల్లో కనిపించరని - మిగతా3లో..

## మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో రాణించాలి..

- తల్లిదండ్రులు మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలకు అవకాశాలు కల్పించాలి
- మహిళను స్త్రీ మూర్తిగా ఆరాధించడం ప్రతి ఒక్కరి బాధ్యత
- మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్13, ప్రభాతవార్త:** మహిళలు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, అన్ని రంగాలలో రాణిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వనపర్తి పట్టణంలోని కళ్యాణసాయి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకలకు జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గతంలో మహిళలకు విద్య అభ్యసించకపోవడం, బాల్య వివాహాలు ఉండేవని, ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కుటుంబంలో చిన్న వయసు నుండి బాలికలను , బాలురను సమానంగా పెంచాలని, స్త్రీ పురుషులు ఇద్దరు సమానమేనని ఆయన అన్నారు. ప్రతి పనిలోను మహిళలకు సమాన హక్కులు కల్పించాలని అన్నారు. లింగ వివక్ష రూపుమాపాలని ఆయన అన్నారు. భారతదేశంలో అత్యధిక జనాభా, గ్రామాలు ఉండడం, వ్యవసాయ రంగం ప్రధాన వృత్తిగా ఉండడం చేత మహిళలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని, ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న దేశంగా మహిళలు అన్ని రంగాలలో ముందు వరసులో ఉన్నారని ఆయన అన్నారు. మహిళలను స్త్రీ మూర్తిగా ఆరాధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఝాన్సీ లక్ష్మిబాయి, రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్క, సావిత్రిబాయి పూలే, ఇందిరా గాంధీ వంటి మహిళలు నేటి తరానికి ఆదర్శం అని మంత్రి సూచించారు. నేటి తరంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకొని విజయాలు సాధిస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మంత్రి మహిళా సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ... మహిళలు, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో చురుకుగా పాల్గొని ఉన్నత స్థాయిలను అధిరోహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం మహిళా పారిశ్రామికులను ప్రోత్సహిస్తున్నదని, మహిళలు ఎంతో నైపుణ్యంతో అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తు న్నారని ఆయన అన్నారు. వివిధ రంగాలలో అభివృద్ధి సాధించిన మహిళలను గుర్తిస్తు ప్రశంసా పత్రాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు, మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి


మంత్రి నిరంజన్‌రెడ్డిని సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్




వివిధ రంగాలలో రాణించిన మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి


సాంస్కృతిక కార్యక్రమంలో నృత్యం చేస్తున్న బాలిక

## మహిళ సాధికారతే సీఎం కేసీఆర్ ఏకైక లక్ష్యం...

- దశాబ్ది ఉత్సవాల్లో మహిళా సంక్షేమ దినోత్సవం
- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, జూన్ 13 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అన్ని విధాలుగా అవకాశాలను, సౌకర్యాలను కల్పిస్తూ పురుషులతో పాటు ధీటుగా అన్ని రంగాల్లో రాణించేందుకు అవకాశాలు కల్పిస్తూ మహిళాలకు పెద్దపీట వేస్తూ మహిళ సాధికారతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలో శ్యాం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గువ్వల బాలరాజు పాల్గొని మహిళలతో పాటు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయంతో మహిళలు వేసిన బతుకమ్మ, ఆటపాటలు ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు, గర్భిణీలకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అమ్మఒడి పథకం ద్వారా 18,46,635 లక్షల మంది మహిళలకు అభివృద్ధి చేకూర్చామని, ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా బాలింతలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్య బాగోగులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామన్నారు. మహిళలకు భద్రత చర్యలు చేపట్టి షీటీం భరోసా, సఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి అంగన్‌వాడీ ఆశా కార్యకర్తల వేతనాలను పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి దేశంలోనే విప్లవాత్మకమైన పథకాలను ప్రవేశ పెట్టిందని, తల్లి బిడ్డలలో పోషణ లోపం లేకుండా చేయడానికి వివిధ చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అగ్రస్థానంలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ద్వారా 6.84లక్షల మంది గర్భిణీలకు లబ్ధి చేకూరిందని, కేసీఆర్ కిట్ పథకం ద్వారా రూ.13,90,636 మంది లబ్ధిదారులకు కిట్స్‌ను అందించి అండగా నిలిచామని ఆయన పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పేదింటి బిడ్డల వివాహానికి భారం కాకుండా తెలంగాణ ప్రభుత్వం రూ.1,00,116లు అందించి అండగా నిలుస్తుందన్నారు. అనంతరం మహిళా సాధికారితపై ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలపై ప్రచురించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మా గౌడ్, మహిళా ఉద్యోగులు తదితరులు ఉన్నారు.


మహిళా సాధికారితపై ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలతో ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి..

- రోడ్డు ప్రమాద స్థలాలను గుర్తించాలి- నేర సమీక్షలో ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్13, ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులను తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ ఆదేశించారు. మహబూబ్‌నగర్‌లోని ఎస్పీ ప్రధాన కార్యాలయంలో మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్, జడ్చర్ల టౌన్, రూరల్ సర్కిల్ పరిధిలోని ఎస్‌హెచ్‌వో, సీఐలతో నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు చాలా జరుగుతున్నాయని, ప్రమాద ప్రాంతాలను గుర్తించి నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌లోని ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలతో సమావేశమై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించాలని, వాటి వల్ల కలిగే ఉపయోగాలను వివరించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన దరఖాస్తు దారుడితోమర్యాదగా మెలగాలన్నారు. బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో నకిలీ విత్తనాలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్ - మిగతా3లో..


సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ నరసింహ

## మహిళా సంక్షేమంలో రాష్ట్రం ముందుంది

### నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 13 ప్రభాతవార్త :** మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం ముందున్నదని నారాయణపేట జిల్లా అభివృద్ధిలో ప్రతి మహిళ ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహిళ సంక్షేమ దినోత్సవాన్ని మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిపి శెట్టి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను 21 రోజులపాటు వివిధ పండగల మాదిరిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అంగన్‌వాడి కేంద్రాలలో ప్రీ స్కూళ్లను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రీ స్కూళ్లలో పిల్లలను చేర్పించడం వల్ల వారికి ప్రభుత్వం అన్నివిధాలా ఉచిత విద్య ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా విద్యకు పెద్దపీట వేసిందని ఐసిడిఎస్ ద్వారా అంగన్‌వాడి కేంద్రాలు, షీటీమ్స్, సఖి కేంద్రాలు పని చేస్తున్నాయన్నారు. ప్రతినెల జిల్లా ఎస్పీతో సమావేశం ఏర్పాటు చేసి మహిళల సమస్యలు ఉంటే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనాథ పిల్లలను గురుకులాలలో చేర్పించడం జరుగుతుందని, జోగిని స్త్రీల పిల్లలను కూడా చేర్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు, ప్రస్తుతం అన్ని ఆసుపత్రులలో నార్మల్ డెలివరీలు జరుగుతున్నాయన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా రుణాలు రూ. 144 కోట్లు వచ్చాయని తెలిపారు. అనంతరం జిల్లాలోని మహిళా సంఘాలకు రూ. 10 కోట్ల బ్యాంకు రుణాల చెక్కులను అందజేశారు. అలాగే స్త్రీనిధి క్రింద రూ. 1 కోటి, కోయిల్‌కొండ మహిళా సంఘాల సభ్యులకు రూ. 24 లక్షల చెక్కు అందజేశారు. ఈసందర్భంగా ఉత్తమ మహిళలకు అవార్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, మున్సిపల్ చైర్మన్ అనసూయ, ఎంపిపి కోయిల్‌కొండ శశికళ, మార్కెట్ చైర్మన్ జ్యోతి, దామరగిద్ద జడ్పీటిసి, షీటీం సుధమాధురి, మహిళలు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలు పురోగమించాలి:జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవ సంబురాలు భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా లోకం పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ హజరయ్యారు. జ్యోతిని వెలిగించి మహిళా సంక్షేమ దినోత్సవం సంబురాలను కలెక్టర్ ప్రారంభించారు. ఇందులో భాగంగా మహిళలు బతుకమ్మలతో ఆట-పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ దశాబ్ద తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి సాధికారికతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ముఖ్యంగా తల్లి కడుపులో ఎదుగుతున్న దశలోనే ఆడపిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడం తల్లిబిడ్డల ఆరోగ్యానికి కీలకంగా మారిందన్నారు. జాతీయ శాంపిల్ సర్వే ద్వారా జిల్లాలో పౌష్టికాహర లోపంతో శిశు జననాల పరిస్థితిని అధిగమించేందుకు కేసీఆర్ పౌష్టికాహారం కిట్ అనే పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్ల సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు రెండు పర్యాయాలు న్యూట్రిషన్ కిట్లను అందజేయడమే కాక వారికి కావాల్సిన వైద్య సదుపాయాలను, మందులను ఉచితంగా అందించిందన్నారు. 2 సంవత్సరాల క్రితం నిర్వహించిన జాతీయ శాంపిల్ సర్వే ద్వారా జిల్లాలో సత్ఫలితాలను సాధించిందని, ఆరోగ్యకరమైన శిశువుల జననం జరుగుతుందన్నారు. మహిళా సంక్షేమానికి విప్లవాత్మక పథకాలను, కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి విజయవంతంగా అమలు చేస్తుందని, మహిళల ఆరోగ్య పరిరక్షణకు, భద్రతకు, వారు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అందిస్తుందన్నారు. వీటిని ఉపయోగించుకొని ఆర్థికంగా సామాజికంగా మహిళలు ముందడుగు వేదుయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మహిళలు పారిశ్రామిక అభివృద్ధికి రుణాల స్వావలంబన దిశగా మహిళలు అడుగులు వేయాలని అకాంక్షించారు. మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ప్రతి అంగన్‌వాడీల్లో తప్పనిసరిగా కిచెన్‌గార్డెన్‌లోను ఏర్పాటు చేసి అక్కడే పండిన తాజా కూరగాయలతో పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. అంతకు ముందు అదనపు ఎస్పీ రామేశ్వర్ మహిళా - మిగతా3లో..


మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## పీయూలో ఉపన్యాస పోటీలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 13, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాలమూరు యూనివర్సిటీలో వివిధ రకాల సాహిత్య-సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తమ ఉపన్యాసాల్లో తెలంగాణ కళా వైభవాన్ని, సంస్కృతి సంప్రదాయాలను, బతుకమ్మ, బోనాలు, పీర్ల పండుగ, సమ్మక్క సారక్క జాతర, కురుమూర్తి జాతర వంటి పలు ప్రాశస్త్య పండుగలను ఉపన్యసించారు. శివసత్తుల విన్యాసాలు, కాకతీయుల కట్టడాల కళావైభవాన్ని వర్ణించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేస్తామని పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ తెలిపారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా డా. భూమయ్య, గాలెన్న, సుదర్శన్‌రెడ్డి వ్యవహరించారు. పీఆర్‌వో డా.అర్జున్‌కుమార్ పర్యవేక్షించారు.



## తహసీల్దార్ ఎదుట నలుగురు బైండోవర్...

**వెల్దండ, జూన్ 13 ప్రభాతవార్త:** నల్లబెల్లం, పట్టీక, నాటుసారా తయారు చేసిన నలుగురు వ్యక్తులు తహసీల్దార్ రవికుమార్ ముందు మంగళవారం ఎక్సైజ్ పోలీసులు బైండోవర్ చేశారు. వివరాల్లోకి వెళితే... బేగంబజార్‌కు చెందిన నరేందర్‌కుమార్ 1500 కిలోల నల్లబెల్లం, 200 కిలోల పట్టీకను బోలెరో వాహనంలో తరలిస్తుంటే ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. మర్రిగుంత తాండకు చెందిన బుజ్జి, కొత్రకు చెందిన గట్టు అంజమ్మ, శ్రీ లక్ష్మమ్మల వద్ద 2 లీటర్ల చొప్పున నాటుసారాను ఎక్సైజ్ పోలీసులు దాడులు చేసి పట్టుకొని మంగళవారం తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ నాటుసారా తయారు చేసిన, విక్రయించిన, నాటుసారా తయారీ సామాగ్రిని తరలించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే రూ.1లక్ష జరిమానతో పాటు జైలు శిక్ష తప్పదన్నారు.

## వైద్యం కోసం ఉప్పల ట్రస్ట్ ఆర్థికసాయం

**వెల్దండ, జూన్ 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శంకర్‌కొండ తాండకు చెందిన నేనావత్ రాజేష్ కుమార్తె సహజ గత ఐదు రోజుల క్రితం శుభాకార్యానికి వెళ్లి వస్తుండగా ఆమనగల్లు మున్సిపాలిటిలో కారు అదుపు తప్పి బోల్తా పడటంతో సహజ తీవ్ర గాయాల పాలై అపస్మారక స్థితిలోకి చేరుకుంది. సహజ హైదరాబాద్‌లో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అండగా నిలిచి సహజ వైద్య ఖర్చులకు రూ.10వేల ఆర్థిక సహయం అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు ఉన్నారు.



## ఎనిమిదవ వార్డులో పర్యటించిన అదనపు కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 13 ప్రభాతవార్త :** నారాయణపేట పరిశుభ్రతకు పట్టణ ప్రజలు, మున్సిపల్ సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. మంగళవారం నారాయణపేట పట్టణంలోని ఎనిమిదవ వార్డులో పర్యటించి రోడ్లు, డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. రోడ్లు పరిశుభ్రంగా ఉంచాలని డ్రైనేజీలలో మురుగును ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపాలిటీ సిబ్బందిని ఆదేశించారు. రోడ్ల ఇంటి నిర్మాణం సామాగ్రి వేయకుండా ఇంటి యజమానులకు తెలపాలన్నారు. ప్రతిరోజు మురుగు కాలువలు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వార్డులలో ఎలాంటి అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిపిఓ కిరణ్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను వెలికితీయడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం...

**-ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి**

**వెల్దండ, జూన్ 13 ప్రభాతవార్త:** గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలపరిధిలోని రాచూర్ గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్‌ఆర్‌ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతకు ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. అనంతరం క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌నాయకులు పర్వతాలు, శ్రీనివాస్‌ముదిరాజ్, బాలకృష్ణ, వెంకటేష్, చంద్రశేఖర్, క్రీడాకారులు సలేశ్వరం, ప్రహ్లాద్, బాలకృష్ణ, శంకర్, కేశవ్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అత్యున్నత స్థానం

**వీపనగండ్ల, జూన్13, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లేని అత్యున్నత స్థానాన్ని మహిళలకు తెలంగాణ రాష్ట్రం కల్పించిందన్నారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల గ్రామ , మహిళలకు అన్ని సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్క మహిళకు అందుతున్నాయని వారన్నారు. వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో పేద మధ్య తరగతి కుటుంబాలు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయితే కేసీఆర్ కిట్ అనే పథకం, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండడానికి పోషక విలువలతో కూడిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అనే పథకం, గర్భిణీస్త్రీలకు, చిన్నపిల్లలకు పాలు ఇచ్చే తల్లులకు పోషకాహార విలువలతో కూడిన ఆరోగ్య లక్ష్మి అనే పథకం, అమ్మఒడి, అంగన్వాడీ, ఆశా ఉద్యోగవర్కర్లకు జీతాలు పెంచడం, మహిళల, యువతీ భద్రతకై తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన షీ టీమ్స్ చాలా సమర్ధవంతంగా పని చేసే మహిళ రక్షణకు ఎంతో తోడ్పాటు ఇచ్చారని తెలిపారు. అదే విధంగా 21 సం.లు నిండిన ఆడపిల్ల పెళ్లి కోసం షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, పథకాలు తీసుకొచ్చారని భాస్కర్‌రెడ్డి అన్నారు.



## రాష్ట్ర ఆయిల్ ఫామ్ సలహా మండలి సభ్యుడిగా వనపర్తి మాజీ మార్కెట్ చైర్మన్ కూచూరు లక్ష్మారెడ్డి

**జల్లాఘణపురం, జూన్13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కమలొద్దిన్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సలహామండలి సభ్యునిగా నియమించినట్లు మంగళవారం లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పంటల బారినపడిలో భాగంగా ఆయిల్‌ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖర్చు తక్కువ లాభాలు ఎక్కువ ఉండే పంటల ను మన రాష్ట్ర రైతులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్న ఆయిల్ ఫామ్ సాగు ఏడాదిలో లక్ష ఎకరాలలో సాగు చేసి రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ రికార్డు సృష్టించిందన్నారు. వనపర్తి జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు వైపు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్న రైతాంగంకు ఆయిల్ ఫామ్ సాగును మరింతగా ప్రోత్సాహించాలని సలహా మండలిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నన్ను కూడా సలహా మండలి రాష్ట్ర సభ్యునిగా నియమించినందుకు మంత్రి నిరంజన్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటానని అన్నారు. గ్రామస్తులు మండల ప్రజలు లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



## కళ్యాణలక్ష్మి, చెక్కులు పంపిణీ చేసిన ఎంపిపి

**మల్దకల్, జూన్ 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యంలో మంగళవారం కళ్యాణలక్ష్మి చెక్కుల ను ఎంపిపి వై. రాజారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గతంలో మిగిలిపోయిన వారి షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాష్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డికి నేతల అశ్రునివాళి

**దేవరకద్ర, జూన్ 13 ప్రభాతవార్త:** దేవరకద్రలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డికి ఆయా పార్టీలకు చెందిన నేతలు నివాళులు అర్పించారు. అనారోగ్యం కారణంగా హైద్రాబాద్‌లో మంగళవారం తెల్లవారుజామున మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి మృతి చెందిన విషయం విధితమే. అయితే అంత్యక్రియల కోసం ఆయన పార్థీవదేహాన్ని ప్రత్యేక అంబులెన్స్‌లో హైద్రాబాద్ నుండి ఆయన స్వగ్రామమైన చిన్నచింతకుంట మండలం పర్కాపూర్ తరలిస్తూ మార్యమధ్యలోని దేవరకద్రలో ఆ అంబులెన్స్‌ను కాసేపు ఆపారు. దీంతో టీడీపీ మండల అధ్యక్షుడు ఆదిహన్మంత్‌రెడ్డితో పాటు టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, నాయకులు ఎక్బాల్‌పాష, రఘు, మున్నూర్‌బాల్‌రాజ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి చేసిన పలు అభివృద్ధి పనులను జ్ఞాపకం చేసుకొని కార్యకర్తలు శోకసంద్రంలో మునిగి పోయారు.



దేవరకద్రలో మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డికి నివాళులు అర్పిస్తున్న నేతలు



మాజీఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి పార్థీవ దేహం

**మంచి నేతను కోల్పోయాం:**

**టీడీపీ మండల అధ్యక్షుడు ఆదిహన్మంత్‌రెడ్డి**

పని చేసే సత్తాగల ఓ మంచి నేతను కోల్పోవడం చాలాభాదాకరమని దేవరకద్ర టీడీపీ మండల అధ్యక్షుడు ఆదిహన్మంత్‌రెడ్డి అన్నారు. దేవరకద్రలో మంగళవారం ఆయన మాట్లాడారు. అభివృద్ధికి బాట వేసిన ఆ గొప్పమనిషి దయాకరన్న అని అన్నారు. ఎప్పుడూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ధైర్యం చెప్పే అలాంటి మనిషి మళ్ళీ దొరకదన్నారు. దేవరకద్ర నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఎప్పుడూ దయాకరన్న చిరస్థాయిలో నిలిచిపోతారన్నారు. దేవరకద్రతో పాటు మక్తల్ నియోజకవర్గాలలోని ప్రజల్లో ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి లేరన్న వార్తను పార్టీ నాయకులు, కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నామన్నారు.

**మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డికి నివాళులర్పించిన ప్రముఖులు**

**నారాయణపేటలో...** మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం పర్కాపూర్ గ్రామంలోని ఆయన స్వగృహంలో పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డిలు ఉన్నారు.

## నూతన కలెక్టరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి



కలెక్టర్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్

**గద్వాల ప్రతినిధి, జూన్ 13 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా నూతనంగా నిర్మాణమైన జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవాన్ని సోమవారం సీఎం కెసిఆర్ ప్రారంభించారు. మంగళవారం నూతన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి కెసిఆర్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. గద్వాల జిల్లా నూతన కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, కెటిదొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, సింగిల్‌విండో డైరెక్టర్ రఘుకుమార్‌శెట్టి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్వాల తిమ్మప్ప, కురుమన్న పాల్గొన్నారు.

## స్వరాష్ట్రంలో మహిళలకు అభ్యున్నతికి ప్రాధాన్యం..

**- మున్సిపల్ చైర్మన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్**

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 13, ప్రభాతవార్త :** తెలంగాణ వచ్చాక మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం పెరిగిందని జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్ అన్నారు. జడ్చర్లలోని చంద్రాగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవంలో ఆమె మాట్లాడారు. ఆడబిడ్డ పుట్టింది మొదలు వృద్ధాప్యం వరకు సర్కార్ ఏదో ఒక రూపంలో సంక్షేమ ఫలాలు అందిస్తున్నదని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్, అమ్మఒడి, గురుకులాల్లో కార్పొరేట్ విద్య, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, పింఛన్లు ఇలా సర్కార్ అన్ని పథకాలతో ఆదుకుంటున్నదని చెప్పారు. మహిళలపై జరుగుతున్న అగాయిత్యాలను అరికట్టేందుకు షీ టీమ్స్ ప్రవేశపెట్టి, రక్షణ చట్టాలను మరింత బలోపేతం చేసిందన్నారు. అంతకముందు జెడ్పీ సీఈవో జ్యోతి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిర సమావేశానికి జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు జ్యోతి, లత, శ్రీశైలమ్మ, ఉమాదేవి, కోట్ల ప్రశాంత్‌రెడ్డి, సతీష్, దేవా, నందకిషోర్‌గౌడ్, ఉమాశంకర్‌గౌడ్, జెడ్పీటీసీ కల్యాణి, నాయకులు పాలాది రామ్మోహన్, టైగర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

## జిల్లాలో 65 ఉన్నత పాఠశాలల్లో అత్యాధునిక సాంకేతికతో డిజిటల్ తరగతి గదులు:డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 13 ప్రభాతవార్త:** శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధించిన పురోగతి సమాజంలోని అట్టుడుగున ఉన్న వారికి ఉపయోగపడినప్పుడే సార్థకత అని డీఈఓ గోవిందరాజులు అన్నారు. మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగర్‌కర్నూల్ జిల్లాలోని 65 ఉన్నత పాఠశాలకు మొదటి విడత డిజిటల్ పాఠశాలు బోధించేలా 79 ఇంచుల అత్యాధునిక టీవీలను సమకూర్చిందన్నారు. ఒక్కో టీవీ ఖరీదు రూ.5లక్షలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మంగళవారం బిజినపల్లి మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాశాల, పాలెం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ టీవీలను డీఈఓ గోవిందరాజులు పరిశీలించారు. అదే విధంగా పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేసి ఏకరూప దుస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి డిజిటల్ తరగతి గదులు అందుబాటులోకి రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమాచార సాంకేతిక రంగలో వస్తున్న విప్లవాత్మక మార్పులు నేటి సమాజానికి ఉపయోగపడటమే కాకుండా భావి తరాలను తీర్చిదిద్దడానికి ఉపయోగించుకోవాలనే విధాన నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. పాఠశాలలకు విద్యారుల సంఖ్యను పెంచాలని ఆయన సూచించారు. డిజిటల్ తరగతి గదుల భద్రత, తదితర వివరాలను ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. మెరుగైన ఫలితాలు వచ్చేలా ప్రణాళిక బద్ధంగా తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.




డిజిటల్ తరగతి గదులను ప్రారంభిస్తున్న డీఈఓ గోవిందరాజులు

## వేసవి శిక్షణ శిబిరం ముగింపు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత





విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసిన దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 13 ప్రభాతవార్త :** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ, నారాయణపేట జిల్లా యువజన క్రీడల అధికారి కృష్ణమాచారి ఆదేశాల మేరకు మే 1 నుండి జూన్ 12 వరకు 43 రోజులపాటు మక్తల్ మిని స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో ఖోఖో, యోగ క్రీడలలో 14 సంవత్సరాలలోపు బాల బాలికలకు మెరుగైన శిక్షణ అందించారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో 70 మంది బాల బాలికలు పాల్గొని, వివిధ క్రీడలలో క్రీడా మెలకువలు నేర్చుకున్నారు. ఈనెల 13న మక్తల్ స్టేడియం గ్రౌండ్‌లో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా డీఎస్పీ సత్యనారాయణ విచ్చేసి క్రిడలలో శిక్షణ పొందిన 70 మంది బాల బాలికలకు ప్రశంసా పత్రాలను అందజేసి క్రీడలలో శిక్షణ ఇచ్చిన విశ్రాంత పీఈటి బి. గోపాల్‌ను కోచ్‌లు రమేష్‌కుమార్, అమ్రేష్‌లను అభినందించారు. కార్యక్రమంలో ఎస్సైలు పర్వతాలు, నరెందర్, రమేష్, విశ్రాంత పీఈటి బి. గోపాలం, పీఈటిలు అమ్రేష్, రమేష్‌కుమార్, దామోదర్, శ్రీవాణి, హనీఫ్, సిద్ధమ్మ, మంజుల, అనిల్ శివాని, మధుప్రియ, అయేషా, సానియా, పావని, మల్లేశ్వరి, 70 మంది బాల బాలికలు పాల్గొన్నారు.

## హజ్‌యాత్ర ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఎఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 13 ప్రభాతవార్త :** జిల్లాకు చెందిన 27మంది ముస్లిం సోదరులు హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా మంగళవారం ఉదయం జిల్లా కేంద్రంలోని తాకీబాబా దర్గా నుంచి హైదరాబాద్‌కు ర్యాలీగా వెళ్లనున్న సందర్భంగా నారాయణపేట జిల్లా అడిషనల్ ఎస్పీ (డిఎఆర్) నాగేంద్రుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్ జెండాఊపి ప్రారంభించారు. జిల్లా నుండి మొత్తం 27 మంది యాత్రికులు సిఐ రవిబాబు, హజ్ సొసైటీ అధ్యక్షులు అమిరొద్దిన్, ఉపాధ్యక్షులు హైమాదుసెని, ముజాహిద్ సిద్ధికి, అబ్దుల్‌సలీం, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

## ట్రైడ్ లైసెన్స్ తప్పనిసరి:కమిషనర్ ఆశ్రితకుమార్



**కల్వకుర్తి, జూన్ 13 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలో మంగళవారం మున్సిపాలిటి కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ వ్యాపార సముదాయాలను పరిశీలించారు. అనంతరం వ్యాపారం చేస్తున్న ప్రతి ఒక్కరు ట్రైడ్ లైసెన్స్‌లు తప్పనిసరిగా తీసుకోవాలని కమిషనర్ సూచించారు. మున్సిపల్ చట్టం ప్రకారం ఏదైనా వ్యాపారం చేస్తున్న వారు మున్సిపాలిటి అనుమతులు లేకుండా చేస్తే వారి చట్టరీత్య చర్యలు ఉంటాయన్నారు. వ్యాపారులు ప్రతి ఒక్కరు ట్రైడ్ లైసెన్స్ తీసుకొని మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌చార్జి శివ, రెవెన్యూ సిబ్బంది చంద్రయ్య, నర్సింహ్మా, నజీర్, శ్రీధర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శాలి పైల్వాన్ ఉర్సులో పాల్గొన్న ఎమ్మెల్సీ చల్లా

**అలంపూర్, జూన్ 13 ప్రభాతవార్త :** అలంపూర్ పట్టణ కేంద్రంలో జరుగుతున్న శాలి పైల్వాన్ ఉర్సులో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పాల్గొని దర్గాలో మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆయనను శాలువాలతో సన్మానించారు కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి రాక

**కోయిల్‌కొండ, జూన్ 13 ప్రభాతవార్త :** నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి నేడు మండల కేంద్రంలో నిర్వహించే సమావేశానికి ముఖ్య అతిథిగా రానున్నారని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి. కృష్ణ, ఎంపిపి శశికళ భీంరెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కుల ను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కళ్యాణలక్ష్మి చెక్కుల లబ్దిదారులు హాజరుకావాలని వారు కోరారు.

## మహిళా సంక్షేమ దినోత్సవం



**గండీడ్, జూన్ 13 ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పరిగిలో మంగళవారం నియోజకవర్గ మహిళా సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గండీడ్ మండలానికి 2 కోట్ల 31 లక్షలు 33 సంఘాలకు, మహ్మదాబాద్ మండలానికి 1 కోటి 34 లక్షల చెక్కులను మహిళా సంఘాలకు ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అంజేశారు. ఎంపిపి మాధవిరాజ్‌కుమార్‌రెడ్డి, జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ రూపేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సలీం, టిఆర్‌ఎస్‌నాయకురాలు సువర్ణ రెండు మండలాల పార్టీ అధ్యక్షులు పెంట్యా నాయక్, బిక్షపతి, ఎపిఎంలు, సిసిలు, మహిళా సంఘం నాయకురాలు సభ్యులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్టకు షాపూర్ గ్రామ మహిళలు..



**జల్లాఘణపూర్, జూన్13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం భాగంగా తెలంగాణ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మండల పరిధిలోని షాపూర్ గ్రామ సర్పంచ్ బాల ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 110 మంది మహిళలను 2 ప్రత్యేక బస్సుల్లో యాదగిరి గుట్ట దైవస్థానానికి మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో తీసుకు వెళ్తున్నామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కృష్ణ నాయక్, శ్రీనివాసులు, గ్రామ కార్యదర్శి , మహిళలు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎంపీపీ మేఘారెడ్డి ఆర్థికసాయం

**పెద్దమందడి, జూన్13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో అనారోగ్యానికి గురై జి.మణెమ్మ మహిళ మంగళవారం మృతి చెందింది. మణెమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి గ్రామానికి చెందిన టీఎంఆర్ యువసేన నాయకులు ఎంపీపీ మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలుపుతూ ఆమె దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు ఎంపీపీ మేఘారెడ్డి ఆర్థికసాయాన్ని టీఎంఆర్ యువసేన నాయకుల ద్వారా పంపించడంతో గ్రామ సర్పంచ్ ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, టీఎంఆర్ యువసేన నాయకులు డి.నరేష్, అడివన్న, జి.వెంకటేష్, కురుమయ్య, జి.రాములు, జి.బాలకృష్ణ తదితరులు అందజేశారు.



## వట్టెం నవోదయ ఆధ్వర్యంలో జీ 20పై అవగాహన సదస్సు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 13, ప్రభాతవార్త:** వట్టెం జవహర్ నవోదయ విద్యాలయం ఆధ్వర్యం లో జీ 20 గురించి ఊయ్యాలవాడ మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం జిల్లా స్థాయి అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. నవోదయ ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్‌రావు, జ్యోతిబాపూలే ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విఘ్నేశ్వరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రావు మాట్లాడుతూ జీ20 ప్రపంచ దేశాల సమాఖ్యకు మన దేశం అధ్యక్షత వహించి మార్గనిర్దేశం చేయడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ కుమార్ మాట్లాడుతూ జీ20 ప్రాధాన్యతను, లక్ష్యాలను మన దేశ పాత్రను క్షుణ్ణంగా వివరిస్తూ బలమైన ఆదర్శవంతమైన ప్రపంచ రూపకల్పన,ప్రపంచ దేశాల ఆర్థిక విద్య వ్యవస్థలను వృద్ధి చేయడం, వివిధ దేశాల పరసర్ప సహకారం, విశ్వ శాంతి అంతర్జాతీయ అవగాహన తదితర లక్ష్యాల సాధనే ధ్యేయంగా మన దేశం కృషి చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. సమావేశంలో పాల్గొన్న అధ్యాపక ఉపాధ్యాయులు విద్యార్థులకు జీ20 అవశ్యకతను, మన బాధ్యతను తెలియపర్చాలని ఆయన సూచించారు. ముమ్ముందు పలు పాఠశాలల్లో ఇలాంటి అవగాహన శిబిరాలను నిర్వహించాలన్నారు.




## మానసిక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న వీపనగండ్ల మండల ప్రజలు :డాక్టర్ వంశీకృష్ణ

**వీపనగండ్ల,జూన్13,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ అంబుజా మానసిక వైద్యురాలు మానసిక రోగులను పరీక్షించారు. డాక్టర్ అంబుజా మాట్లాడుతూ... వివిధ గ్రామాల నుండి సుమారుగా 40 మంది వివిధ రకాలైన మానసిక జబ్బులతో బాధపడుతున్నారని మానసికంగా బాధపడుతున్న వారిలో అన్ని వయసుల వారు ఉన్నారని వారికి తగిన సైకాల జికల్‌గా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో,అదేవిధంగా ఆరోగ్యపరంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వారికి వివరించామని తెలిపారు. డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడు తూ... మానసికంగా బాధపడుతున్న వారికి తగిన పరీక్షలు చేసి అవసరమైన వారికి మెడిషిన్ అందజేశామని, కౌన్సిలింగ్ చేసామని తెలిపారు.

## ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందజేత

**- పెద్దమారూర్ గ్రామ సర్పంచ్ గోవింద్ శ్రీధర్‌రెడ్డి**

**చిన్నంబావి,జూన్13,ప్రభాతవార్త:** చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో గత 6 నెలల కిందట రాత్రి సమయంలో ఎద్దులు షార్ట్ సర్క్యూట్‌కు గురై రెండు కాడెద్దులు మృతి చెందాయి. రైతు లొంక శేఖర్‌రెడ్డి వెంటనే గ్రామ సర్పంచ్ గోవిందు శ్రీధర్‌రెడ్డికి సమాచారం అందించారు. వెంటనే గ్రామ సర్పంచ్ గోవింద్ శ్రీధర్‌రెడ్డి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి దృష్టికి, విద్యుత్ శాఖఅధికారుల దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి వెంటనే విద్యుత్ అధికారులను గ్రామానికి పంపించారు. మృతి చెందిన కాడెద్దులను చూసి



విద్యుత్ శాఖ అధికారులు ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. కుటుంబానికి జీవనాధారం అయిన కాడెద్దులు చనిపోయాయని ప్రభుత్వం నుండి నష్టపరిహారం వచ్చే విధంగా చేస్తామన్నారు. మంగళవారం ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం రూ.40వేలు చెక్కు గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్ విద్యుత్ శాఖ అధికారులు అందజేశారు. ప్రభుత్వం నుండి సాయం అందజేసేందుకు కృషి చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు , విద్యుత్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి**

**చిన్నంబావి,జూన్13,ప్రభాతవార్త:** చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గ్రామంలో తిరుగుతు ఒక కుటుంబ సభ్యుడిగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తు వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నూతనంగా సీసీ రోడ్లకు ఫార్మేషన్ రోడ్డుకు నిధులను మంజూరు చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని త్వరలో ప్రారంభిసానతరని ఇండ్లు లేని నిరుపేదలకు 3 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే, చికిత్స చేయించుకున్న వారు సీఎంఆర్‌ఎఫ్‌కి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి కురుమయ్య, సర్పంచ్ నంది కౌసల్య రాజేశ్వర్‌రెడ్డి, పార్టీ వ్యవహారాల ఇంచార్జీ గోవింద్ శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఈదన్న యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతి పట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం

**వనపర్తి ప్రతినిధి,జూన్13,ప్రభాతవార్త:** మాజీ శాసనసభ్యులు కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతి మహబూబ్‌నగర్ జిల్లాకే గాక తెలంగాణ ప్రాంతానికి తీరని లోటని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. మూడు సార్లు మహబూబ్ నగర్ జిల్లా నుండి ప్రాతినిథ్యం వహించిన దయాకర్‌రెడ్డి తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం కట్టుబడి ఉన్నారని వారు నిరంతరం ప్రజా సేవ కోసం అంకితభావంతో కృషి చేశారని తాను కేంద్ర మంత్రిగా ప్రాతినిథ్యం వహించినప్పుడు వారు మక్తల్ నియోజకవర్గం , మహబూబ్ నగర్ జిల్లాలోని అనేక సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కారమయ్యే వరకు విశ్రమించేవారు కాదని, వారు తనకు మంచి మిత్రులని బండారు దత్తాత్రేయ వారితో తనకున్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నానని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ కష్ట సమయంలో వారి సతీమణి సీతాదయాకర్‌రెడ్డికి , కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు బండారు దత్తాత్రేయ తెలియజేశారు.

## ఉపాధి హామీలో కూలీల సంఖ్య పెంచాలి

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 13 ప్రభాతవార్త :** మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలను పెంచడం వల్ల కూలీలకు ఉపాధి లభించడమే కాక పనులు పూర్తి చేయడానికి వీలు కలుగుతుందని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ ఏపిఓలు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో ఉపాధి హామీ పనులలో కూలీలశాతం పెంచుటకు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు. ఎపిఓలు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్లాట్లను కుదింపు చేయవద్దంటూ వినతి

**చిన్నచింతకుంట,జూన్ 13 ప్రభాతవార్త :** ఎమ్మెల్యేగా దయాకర్‌రెడ్డి హయాంలో అమ్మాపూర్ గ్రామం సమీపంలో 163/2/3/5 సర్వే నంబర్ల గల 7.29ఎకరాలలో 144 మంది లబ్దిదారులకు 125 గజాల చొప్పున ప్లాట్లను మంజూరు చేశారు. కాని ఇప్పుడు ప్లాట్లను కుదింపు చేసి వేరే వారికి అవకాశం కల్పిస్తామని చెబుతున్నారు. గతంలో ఇచ్చిన ప్లాట్లను యధావిధగా ఉంచుతూ ఇల్లు నిర్మించి ఇవ్వాలని లబ్దిదారులు మంగళవారం తహసిల్దార్ సువర్ణ రాజుకు వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు జట్టెం విజయలక్ష్మి, జట్టెం బాలకృష్ణ అనిత, చిట్టెమ్మతో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్, మండల అధ్యక్షులు దశరథ, ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ, ఓబిసి మండల అధ్యక్షులు జట్టెం మధు, బిజెవైఎం మండల అధ్యక్షులు రాము, నాయకులు వడ్డెమాసన్న, ప్రసాద్, కురుమూర్తి పాల్గొన్నారు.



## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఆర్. కిశోర్

**ఉండవల్లి,జూన్ 13 ప్రభాతవార్త :** ఉండవెల్లి మండల పరిధిలోని చిన్న ఆముదాలపాడు గ్రామానికి చెందిన అడ్డాకుల సుందరాజు అడ్డాకుల సుదేవమ్మకి సోమవారం యాక్సిడెంట్ కావడంతో కర్నూలులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న అలంపూర్ బిఆర్‌ఎస్ యువజన నాయకులు ఆర్. కిశోర్ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. డాక్టర్లతో ఆరోగ్యశ్రీ వర్తించేలా మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి దేవన్న, పుల్లూరు హుస్సేన్, విజయ్ పాల్గొన్నారు .



# గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి...

- రానుంది కాంగ్రెస్ ప్రభుత్వమే..
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి...
- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**కల్వకుర్తి, జూన్ 13, ప్రభాతవార్త:** గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టి మోసం చేసి గద్దెనెక్కేందుకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆరోపించారు. మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి, ఆలేరు కాంగ్రెస్ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్యలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ దళిత సీఎం, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం వంటి పలు హామీలను నేరవేర్చకుండా వాటిని తుంగలో తొక్కి మల్లి గద్దెనెక్కేందుకు ఊరూరా మాయమాటలు చెప్పి ప్రలోభాలకు గురి చేసేందుకు పాల్పడుతున్నారని, బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న జిమ్మిక్కులను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు సైనికుల్లా పనిచేసి బీఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆలేరు ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. వరంగల్ డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లోని విషయాలను ఇంటింటికి తెలియజేస్తూ ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, పాలకులకు ఎన్నికలు రాగానే అభివృద్ధి సంక్షేమ పథకాలు గుర్తుకొచ్చి గ్రామాల్లో పర్యటిస్తూ... మేముంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచిస్తూ మరోసారి మోసం చేయడానికి వస్తున్నారని, అలాంటి నాయకులతో జాగ్రత్తగా ఉండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ప్రజలకు న్యాయం చేసేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడంలో ముందు వరుసలో ఉందని, హామీలను నేరవేర్చడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను, రాష్ట్రాన్ని నట్టేట ముంచుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మధు, బడేంగ్‌పేట మేయర్ పారిజాత, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డితో పాటు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

# మహిళ సంక్షేమంలో తెలంగాణ అగ్రస్థానం..

**ఆడబిడ్డల అభివృద్ధికి కెసిఆర్ పెద్దపీట .. మహిళా సంక్షేమానికి విప్లవాత్మక పథకాలతో దేశానికి స్ఫూర్తి**

**అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహాం**

**ఉండవల్లి,జూన్ 13 ప్రభాతవార్త :** మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అలంపూర్ చౌరస్తాలోని ఏజీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి సీఎం కెసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆడబిడ్డలను పైకి తీసుకురావాలన్న తపనతో సీఎం కెసిఆర్ అనేక పథకాలను అమలు చేస్తూ దేశానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. మహిళా సంక్షేమానికి ఏ రాష్ట్రం చేయనన్ని పనులు తెలంగాణలో జరుగుతున్నాయని వివరించారు. తెలంగాణ ఉత్సవాల్లో భాగంగా జరుపుకుంటున్న మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా మహిళా లోకానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కళ్యాణలక్ష్మితో ఇంటి పెద్దలా, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌తో ఇంటి డాక్టర్‌లా కెసిఆర్ కిట్‌తో మేనమామలా, అమ్మఒడితో సంరక్షకుడిలా, ఆరోగ్యలక్ష్మితో ఆరోగ్య దాతగా, షీటీంల తో రక్షకుడిగా ముఖ్యమంత్రి కెసిఆర్ అండగా నిలిచారని పేర్కన్నారు. బీడ కార్మికులకు పెన్షన్‌తో భరోసానిస్తూ ఒంటరి మహిళలకు చేదోడుగా ఉంటున్నారని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని రాజకీయ వ్యవస్థలు భాగస్వామ్యం చేసిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందని అన్నారు. బిందెలతో నీటికోసం కిలోమీటర్ల దూరం నడవకుండా, ఇంటికే సురక్షిత నీరు అందించాలన్న ఉద్దేశంతో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచిన ఆపద్భాందవుడని చెప్పారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

## చిమనగుంటపల్లి , రాజపేటలో గ్రామ దేవతలను దర్శించుకున్న ఎంపీపీ మేఘారెడ్డి

**- శాలువా, పూలమాలలతో ఎంపీపీ మేఘారెడ్డికి ఘన సన్మానం**

**పెద్దమందడి,జూన్13,ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని చిమనగుంటపల్లి గ్రామంలో మంగళవారం పెద్దమ్మ పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామస్తుల కోరిక మేరకు చిమనగుంటపల్లి వెళ్లిన ఎంపీపీ మేఘారెడ్డికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం రాజపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో శివలింగాన్ని, రాజరాజేశ్వరి అమ్మ వారిని దర్శించుకున్నారు. ధ్వజస్తంబానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వనపర్తి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యం, అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ సానె కిచ్చారెడ్డి, జల్లాఘణపురం మాజీ జడ్పీటీసీ రమేష్ గౌడ్, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు బ్రహ్మచారి, రాధాకృష్ణ, సతీష్ కుమార్, సర్పంచ్ రాధాకృష్ణ, తిరుపతిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నందిపేట తిరుపతయ్య యాదవ్, శ్రీకాంత్, విష్ణువర్ధన్, వెంకటయ్య, తిరుపతయ్య, రాఘవేందర్, రాములు, వెంకటేష్, నరేష్, శివర్ధన్‌రెడ్డి, ఫజల్, తదితరులు ఉన్నారు.



ధ్వజస్తంబానికి పూజలు చేస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

## మహిళల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డి

**మద్దూరు,జూన్ 13 ప్రభాతవార్త :** మండలంలోని గ్రీన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా మహిళా లోకానికి ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు, కళ్యాణలక్ష్మితో ఇంటిపెద్దలా, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌తో ఇంటి డాక్టర్‌లా, కెసిఆర్ కిట్‌తో మేనమామలా,అమ్మఒడితో సంరక్షకుడిలా, ఆరోగ్య లక్ష్మితో ఆరోగ్య దాతగా, షీటీంలతో రక్షకుడిగా ముఖ్యమంత్రి కెసిఆర్ అండగా నిలిచారని పేర్కొన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్‌తో భరోసానిస్తూ ఒంటరి మహిళలకు చేదోడుగా ఉంటున్నారని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని రాజకీయ వ్యవస్థలు భాగస్వామ్యం చేసిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందని అన్నారు. బిందెలతో నీటికోసం కిలోమీటర్లు దూరం నడవకుండా ఇంటికే సురక్షిత నీరు అందించాలన్న ఉద్దేశంతో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచిన ఆపద్భాందవుడని చెప్పారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండలస్థాయి అధికారులు, ఆశా వర్కర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, మండల మహిళా కార్యకర్తలు, టిఆర్‌ఎస్ అభిమానులు పాల్గొన్నారు.



మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

## నిడుగుర్తి పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి

**ఉట్కూర్,జూన్ 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నిడుగుర్తి పాఠశాలను మండల విద్యాధికారి వెంకటయ్య మంగళవారం పరిశీలించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ సూచించిన రోజువారి షెడ్యూల్ ప్రకారం పాఠశాలలు తప్పనిసరిగా కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెరిగే విధంగా తగిన కార్యక్రమాలు రూపొందించి తల్లిదండ్రలకు అవగాహన కల్పించాలని కోరారు. అలాగే పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మనడి పనితీరును పరిశీలించి గడువులోపు పూర్తిచేసి ప్రారంభించాలని అందుకు తగ్గట్టు పనిలో వేగం పెంచాలని ఛైర్మన్లకు సూచించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి నూతన మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించేందుకు ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, ఉపాధ్యాయులు పద్మ, సునిత, వెంకటప్ప, సుజాత,సలాం లియాకత్, శ్రీనివాస్, ఎస్ఎంసి తెలుగు మీడియం ఛైర్మన్ నర్సింహులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగశిల ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం

**నేడు వేప,రాగి చెట్లకు కళ్యాణం.. హమాలీ సంఘం, భక్తులు, అర్చకుల సహకారంతో మహోత్సవాలు**

**దేవరకద్ర,జూన్ 13 ప్రభాతవార్త :** దేవరకద్రలో మంగళవారం స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో నాగశిల ప్రతిష్టాపన మహోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. పట్టణ హమాలీ సంఘం, భక్తులు, అర్చకుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహోత్సవాల మొదటిరోజు వివి ధ స్థాపన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే బుధవారం నాగశిల ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా ఉదయం 7.45 గం.లకు యంత్ర ప్రతిష్టాపన పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం నాగశిల ప్రతిష్టాపన పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే దేవస్థానం ఆవరణలో వేప, రాగి చెట్లకు కళ్యాణం నిర్వహించనున్నారు. కావున కార్యక్రమానికి పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.



## బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తా: జనుంపల్లి దుష్యంత్‌రెడ్డి

**నవాబ్‌పేట,జూన్ 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎన్మన్‌గండ్ల శివారులో 142,143 సర్వేలలో జరుగుతున్న అవకతవకలను గురించి మంగళవారం మాజీ జిల్లా అధికార ప్రతినిధి జనుంపల్లి దుష్యంత్‌రెడ్డి పొలాన్ని సందర్శించి సమస్య గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న అక్రమాల గురించి స్థానిక బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్మన్‌గండ్ల శివారులో ఉన్న 142, 143 సర్వేనంబర్‌లో మధ్య జరుగుతున్న అవకతవకల సంబంధిత బాధితులకు న్యాయం జరిగే విధంగా అన్ని విధాలుగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

## 2023,24 విద్యా సంవత్సరం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలి

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 13 ప్రభాతవార్త :** 2023, 24 విద్యా సంవత్సరం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్కిల్ సెంటర్‌లో సెమినార్‌విత్ టీచర్స్ అకాడమిక్ ఇయర్ ప్రణాళికలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యాబోధనలో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్,డీఈఓ రవిందర్, దామరగిద్ద ధన్వాడ, కృష్ణ మండలాల ఉపాధ్యాయులు 227 మంది వరకు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

**కిషన్‌గూడ గ్రామానికి చెందిన తిరుపతయ్య కుటుంబానికి రూ. లక్షల చెక్కు అందజేత**

**నవాబ్‌పేట,జూన్ 13 ప్రభాతవార్త :** నవాబ్‌పేట మండలం కిషన్‌గూడ గ్రామానికి చెందిన తిరుపతయ్య కొంతకాలం క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా తిరుపతయ్య కుటుంబానికి ఆసరాగా నిలుస్తూ మంగళవారం టిఆర్‌ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ఉండి రూ. 2 లక్షల చెక్కును ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మంజూరు చేయించారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక సర్పంచ్ గ్రామస్తుల సమక్షంలో తిరుపతయ్య కుటుంబ సభ్యులకు చెక్కును ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అందజేశారు.

## అన్ని రంగాల్లో మహిళలు పురోగమించాలి:జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు తమ రక్షణకై 100 లేదా 040 27852246 నెంబరును సంప్రదించి రక్షణ పొందాలని కోరారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన 50 మహిళా ఉద్యోగులను శాలువాలతో సత్కరించి బహుమతులను ప్రధానం చేశారు. నాగర్‌కర్నూల్ ఆర్డీఓ నాగమణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి వెంకటలక్ష్మి, జిల్లా భూగర్భ జలాల అధికారిని రమాదేవి, డీఆర్డీఓ నర్సింగ్‌రావు, జిల్లా పరిషత్ సీఈఓభాగ్యలక్ష్మి, ఎల్డీఎం కౌశల్ కిషోర్ పాండే, డీపీఎం అరుణాదేవి, సీడీపీఓ సంగీత, శ్రీనిధి ఆర్ఎం మహేంద్ర, మహిళలు తదితరులు ఉన్నారు.

## స్వరాష్ట్రంలో మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం..!

మొదటి పేజీ తరువాయి భాగం..

లైంగిక వేధింపులను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా సిసి కెమెరాల ఏర్పాటు, షీటీమ్స్ ఏర్పాటు చేశామని, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్‌కి శిక్షణతోపాటు, మహిళలకు డ్రైవింగ్ శిక్షణ వంటివి ఇచ్చినట్లు తెలిపారు. అంతేకాక మహిళ పేరుపైనే రుణాలు, పట్టాలు ఇవ్వడం జరుగుతున్నదని, ఇవన్నీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింలు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, వైస్ ఛైర్మన్ గణేష్, ఎంపిపి సుధాశ్రీ, వైస్ ఎంపిపి అనిత, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి మధుసూదన్‌గౌడ్,ఎల్‌డిఎం భాస్కర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, బిసి వెల్ఫేర్ అధికారి ఇందిర, సిపిఓ దశరథం, మత్స్యశాఖ ఏడి రాధారోహిణి, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, సిడిపిఓ శైలశ్రీ, కౌన్సిలర్లు, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు హాజరయ్యారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి..

మొదటి పేజీ తరువాయి భాగం..

పరిధిలో సైబర్ నేరాలపై అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, డీఎస్పీలు మహేశ్, రమణారెడ్డి, మహబూబ్‌నగర్ రూరల్ సీఐ రాజేశ్వర్‌గౌడ్,జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ రమేశ్‌బాబు, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జములప్ప , ఎస్సైలు పాల్గొన్నారు.

## ముగిసిన దయాకర్‌రెడ్డి ప్రస్థానం..

మొదటి పేజీ తరువాయి భాగం..

అభిమానులు గుర్తు చేసుకున్నారు.

**మాజీ ఎమ్మెల్యేకు ప్రముఖుల సంతాపం..** మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతి పట్ల టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేస్తూ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే పాడెను చంద్రబాబు మోశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ నితం ప్రజల్లో ఉంటూ మంచిపేరు తెచ్చుకున్నారని ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పార్థివదేహాన్ని సందర్శించి పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి,బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, అంజయ్యయాదవ్, మాజీ మంత్రులు డికె అరుణ, జి. చిన్నారెడ్డి, మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.అంతిమ యాత్రలో ఎంపి, ఎమ్మెల్యేతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు అండ... సీఎం రిలీఫ్ ఫండ్..

**వంగూరు, జూన్ 13 ప్రభాతవార్త:** వంగూరు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన సామ పద్మకు మంజూరైన రూ.40,000 వేల చెక్కును కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి మంగళవారం బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధిపొందారని,నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొ రేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని తెలిపారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యా లతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందని ఆయన తెలిపారు.బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.



## ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



**వనపర్తి విద్యా విభాగం,జూన్13,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వనపర్తి మండలం ఎమ్మార్సీ భవనం, కృష్ణదేవరాయ నగర్‌లో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉచిత పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం ద్విభాష విధానంలో పుస్తకాలను ముద్రించి, సులువైన మార్గాలలో బోధించడానికి అనుకూలంగా ఉన్న పుస్తకాల పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు. మండలంలో అన్ని యాజమాన్య పాఠశాలలకు అవసరమైన పుస్తకాల సంఖ్య 49,273 గాను అందులో పార్ట్ వన్, లాంగ్వేజ్ , ఆంగ్ల మాధ్యమం, అన్ని కలిపి మొత్తం 35,466 పాఠ్య పుస్తకాలను 31,469 పుస్తకాలు మాత్రమే మండలానికి అందాయని ఇంకా 3997 అందాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హరిజనవాడ జీహెచ్ఎం చంద్రశేఖర్ , పాఠశాల జీహెచ్ఎం గణేష్, సీఆర్పీలు బాలవర్ధన్, రవి శేఖర్, రాధిక, హైమావతి, రేణు, షబానా తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ పెద్దపీట

**-దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు**

**-కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

**కొడంగల్ రూరల్, జూన్ 13 (ప్రభాతవార్త) ః**
తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ పెద్దపీఠ వేస్తున్నారని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఆడ బిడ్డలకు అన్న, తమ్ముడు, మేనమామల, కంటికి రెప్పలా సీఎం కేసీఆర్ కాపాడుతున్నారన్నారు. షీ టీంలతో మహిళలకు రక్షణ, ఆసరాతో అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి విప్లవాత్మక పథకాలతో దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. పేదింటి ఆడపడుచుల పెళ్లిల కోసం కళ్యాణలక్ష్మీ, షాదీము బారక్ పథకాలతో ఆర్థిక సహాయం అందిస్తూ భరోసా కల్పిస్తున్నారన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్‌తో భరోసా ఇస్తూ ఒంటరి మహిళలకు చేదోడుగా ఉంటున్నారని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించి రాజకీయ వ్యవస్థల్లో భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. తాగునీటి కోసం బిందెలతో కిలో మీటర్ల దూరం వెళ్లకుండా ఇంటింటికి మిషన్ భగీరథ తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. అనంతరం మహిళా సంఘాలకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ కృష్ణన్, మార్కెట్ కమిట చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, కౌన్సిలర్‌లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-ఆడపిల్లల భద్రతకు ప్రత్యేక చర్యలు**

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**


చేవెళ్లలోని కెజిఆర్ గార్డెన్‌లో మహిళ సంక్షేమ దినోత్సవంలో పాల్గొన్న చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య,ఆర్డిఓ వేణుమాదవరావు

**చేవెళ్ల, జూన్ 13, ప్రభాతవార్త**
మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ళ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని బోనాలు బతుకమ్మలు కోలాటాలతో ఘనంగా మహిళా సంక్షేమ దినోత్సవం సంబరాలను ఘనంగా చేశారు. ఈ సందర్బంగా చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఆడపిల్లల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళలు, తల్లీ బిడ్డల సంక్షేమమే సమాజ ప్రగతికి తొలి మెట్టు, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. మహిళా,శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలనఉ ప్రవేశపెట్టిందన్నారు. పిల్లలు, తల్లుల్లో పోషణలోపం లేకుండా చేయడానికి వివిధ చర్యలు తీసుకోవ దంలో ప్రభుత్వం అగ్రస్దానంలో ఉందన్నారు. మహిళా సంకేమం, సాధికారిత, భద్రతకు పెద్దపీట వేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణనే అన్నారు. ఆసరా, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, గురుకురాలు, మహిళా డిగ్రీ కాలేజీలు, విహబ్, మహిళల పేరుమీదే ప్రభుత్వ ఇండ్లు, స్దలాలు, పట్టాలు, మహిళా రిజర్వేషన్‌లు అత్యున్నత పదవుల్లో మహిళలకు అగ్రస్దానంలో ఉందన్నారు. శివు మరణాలు తగ్గించేందుకు అసుపత్రుల్లో వసతులను కల్పించారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకునే మహిళలకు తగిన ఆర్థిక సహాయం అందించేందుకు కెసిఆర్ కిట్ పథకంను ప్రవేశపెట్టిన ఘనత సిఎంకు దక్కిందన్నారు. గర్భిణులు బాలింతల సంక్షేమమే లక్ష్యంగా తెచ్చిన పథకం మూడు విడతలుగా రూ.12 వేల రూపాయలనఉ అందిస్తుందన్నారు. మహిళల సర్వోన్నతి కోసం సిఎం కెసిఆర్ పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ, అభివృద్ది భద్రత పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఘనంగా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ వేణుమాదవరావు, చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లీ మాలతీ, ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, వైస్ ఎంపిపి శివప్రసాద్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అద్యక్షుడు శివారెడ్డి, సర్పంచులు జాంగీర్, మోహన్‌రెడ్డి, నాయకులు గిరిధర్‌రెడ్డి, నర్సింలు, మర్పిల్లి క్రిష్ణారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హయాంలోనే అభివృద్ధి పనులు

**తలకొండపల్లి జూన్13, ప్రభాతవార్త :**
నాడు ఎమ్మెల్యే ఉన్నప్పుడు చేయలేదు కాని ఇప్పుడు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అభివృద్ధి పనులు చేయడంలేదని ఆరోపించాడం ఎంతో వరకు సమంజసమని బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...గతంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ టిడిపి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గెట్ నుండి పడకల్ గ్రామ వరకు కల్వట్లు, బిటి రోడ్డు ఆయన హయాంలోనే వేసినవి తప్ప తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న వంశీ చందర్ రెడ్డి రోడ్డుకి తట్ట మట్టి కూడా వేయలేదని పేర్కొన్నారు. ఇప్పుడేమో కాంగ్రెస్ నాయకులు ఏమి మొహం పెట్టుకొని పాదయాత్ర చేస్తానారంటూ కల్వకుర్తిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా వంశీ చందర్ రెడ్డి ఐదు సంవత్సరాలు ఉండి ఏమి చేసింద్రో చెప్పాలి అన్నారు. ఉమ్మడి పడకల్‌కి చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదు తట్ట మట్టి రోడ్ల కూడా వేయలేదని ఇక ముందు ఏం చేస్తారని మీతో ఎం అవుతుందని ప్రశ్నించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. అదే విధంగా బిజెపి తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపుతుందని దుయ్యబట్టారు. తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ 100 సీట్లు గెలుపు ఖాయమని కల్వకుర్తిలో మళ్లీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్ గెలిచి మంత్రి కావడం ఖాయమని గుర్తు పెట్టుకొండి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్, ఉప సర్పంచ్ రాజమోని తిరుపతి, మాజీ ఎంపిటిసి కడమోని రవి, తదితరులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

**-ఎంపిపి దేపావత్ కమ్లి మొత్యనాయక్**


కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దేపావత్ కమ్లిమొత్యనాయక్

**కడ్తాల్, జూన్ 13 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం అంధత్వ నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంతో జీవితాలకు కొత్త వెలుగు లభిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎంపిపి కమ్లి మొత్యనాయక్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండలంలోని బాలాజీనగర్ తండా, పల్లె చేలుకతండా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కడ్తాల్ ఎంపిపి దేపావత్ కమ్లిమొత్యనాయక్, స్థానిక సర్పంచ్‌లు రామావత్ కమ్లి, లోక్యనాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని లక్షలాది మందికి తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు ద్వారా అత్యాధునిక పరికరాలను వినియోగించి నేత్ర పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. కంటి వెలుగు శిబిరం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎంపిపి కమ్లి మొత్యనాయక్ సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు రాములుగౌడ్, డా కిరణ్‌కుమార్, సంపూర్ణ, హెల్త్ ఆఫీసర్ సుధీర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతిని విజయవంతం చేయాలి


గోదుమకుంట గ్రామ పంచాయతీలో బ్రోచర్‌ని పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ కమిషనర్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక అధికారి నాగేశ్వర్‌రావు

**కీసర, జూన్13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్బంగా ఈ నెల 15వ తేదీన జరుగబోయే పల్లె ప్రగతి ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలని పంచాయతీ రాజ్ కమీషనర్, రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక అధికారి నాగేశ్వర్ రావు అన్నారు. మంగళవారం డిఎల్‌పిఏ స్మితతో కలిసి గోదుమకుంట గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రగతి ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వార్డు సభ్యులు, గ్రామస్తులు ముందుకు రావాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీలో బ్రోచర్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి, వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్, సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, చీర శేఖర్ కురుమ, చీర రజిత శ్రీ మహేష్, తాండూరి సంధ్య దశరధగౌడ్, నాచారం పద్మ యాదగిరిగౌడ్, మంచాల స్వరూప పెంటయ్య, జంగం శివయాదవ్ పాల్గొన్నారు.

## శ్రీవారి పవిత్రోత్సవాలను విజయవంతం చేయాలి


శ్రీవారి పవిత్రోత్సవాల పోస్టర్‌ను విడుదల చేస్తున్న పట్టణ ప్రముఖులు

**కొడంగల్, జూన్ 13ప్రభాతవార్త**
తిరుమల తిరుపతి దేవస్దానానికి అనుసంధానంగా నిత్య పూజలతో విరాజిల్లుతున్న కొడంగల్ శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర దేవాలయ పవిత్రోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ అర్చకులు, దేవాలయ శాశ్విత ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, రత్నం, మున్సిపల్ చెర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్, డాక్టర్ రవీంద్రయాదవ్, డీఏఎస్ఎస్ జిల్లా అద్యక్షులు లోకూర్తి జయతీర్ధాచారీ, ఆలయ ఈఓ బాల్‌రాజ్‌లు కోరారు. జులై మాసంలో నిర్వహించే పవిత్రోత్సవాల పోస్టర్‌ను ఆలయంలో అవిష్కరించారు. అనంతరం పవిత్రోత్సవాల నిర్వహణకు సంభందించి మంగళవారం స్దానిక శ్రీవారి ఆలయంలో పట్టణ ప్రముఖులతో చర్చించారు. తిరుమల తిరుపతి దేవస్దానంలో మాదిరిగానే అక్కడి అర్చక బృంధం అద్వర్యంలో జులై 12 నుంచి 4 రోజుల పాటు నిర్వహించే పవిత్రోత్సవాల్లో భాగంగా 12న ఆచార్య వరణము, సేనాధిపతి ఉత్సవం, మృత్యంగ్రహణము, అంకురార్పణ, వేదారంభం, 13న ఉత్సవ మూర్తుల శతకలశ తిరుమంజనం, అగ్ని ప్రతిష్ట, విశేష హోమములు, పవిత్ర ప్రతిష్ట, కుంభావాహన, విశేష హోమములు, 14న విశేష ఉక్త హోమములు, పవిత్ర సమర్పణ, విశేష హోమములు, 15న విశేష హోమములు, పవిత్రోత్సవము, పవిత్రోత్సవ మహా పూర్ణాహుతి, కుంభబింబ ప్రదక్షిణము, ప్రోక్షణ, అక్షతారోపణము, అర్చక బహుమానముతో పవిత్రోత్సవాలు ముగుస్తాయన్నారు. కార్యక్రమంలో మురారి వశిష్ట, శ్రీనివాసాచారీ, బాలప్రకాష్, పప్పుధాగ, కిషన్ ధాగ, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**బొంరాస్‌పేట్, జూన్13, ప్రభాతవార్త ః** బొంరాస్‌పేట్ మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాపల్లితండాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా దుస్తులను మంగళవారం అందించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు గౌరారం గోపాల్ తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సంవత్సరంకు రెండు జతల దుస్తులను ఉచితంగా అందించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థికి దుస్తులతోపాటు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉచిత బోధన వంటి సౌకర్యలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. విద్యార్థులు ఒకే విధంగా దుస్తులను ధరించడం ద్వార విద్యార్థులలో తేడాలు లేకుండా కలిసి ఉండేందుకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు, తాండప్రజలు పాల్గొన్నారు.


విద్యార్థులకు దుస్తులు అందిస్తున్న ఎచ్‌ఎం.

## యువశక్తిని మెల్కొలిపేందుకే క్విజ్ కాంపిటిషన్

**-కాంగ్రెస్ గ్రామ కమిటి ప్రెసిడెంట్ మైపూస్**


మాట్లాడుతున్న మైపూస్

**పెద్దేముల్, జూన్ 13, ప్రభాతవార్త:**
హైద్రాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మెల్కొలిపేందుకే కాంగ్రెస్‌పార్టీ తరపున క్విజ్ కాంపిటిషన్ ఏర్పాటు చేసినట్లు గ్రామ కమిటి ప్రెసిడెంట్ మైపూస్ అన్నారు. గ్రామగ్రామాన వెబ్‌లింక్‌తో రిజిస్ట్రేషన్ చేయడానికి సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ మంగళవారం బయలుదేరారు. ఈ సందర్భంగా మైపూస్ మాట్లాడుతూ 60 నిమిషాల్లో 60 ప్రశ్నలకు సమాదానం ఇచ్చిన వారికిమొదటి బహుమతిగా లాప్‌ట్యాప్, రెండవ బహుమతిగా ఫోన్, మూడవ బహుమతిగా ట్యాబ్‌తో పాటు 40 బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అంతేగాకుండా నియోజకవర్గంలో మహిళా టాపర్‌లకు స్కూటిలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇట్టి క్విజ్ పోటిలలో ప్రతిఒక్కరు పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్, తాండూరు కోఆర్డినేటర్ ప్రవీన్, ఆర్డినేటర్స్ కచ్చి ఆవేస్, రాజు నాయక్, నితిన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే,ఎంపి

**- మండల బిఆర్ఎస్ పార్టీ అధక్షుడు చంద్రారెడ్డి తల్లి పార్వతమ్మ మృతి**


పాడే మోస్తున్న ఎంపి రంజీత్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ జూన్13, ప్రభాతవార్త :**
శంషాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి మాతృమూర్తి పార్వతమ్మ మంగళవారం తెల్లవారు జామున తుదిశ్వాస వదిలారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఆమె మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులందరి మధ్యన తుది శ్వాస వదిలారు. దీంతో చిన్న గొల్లపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పార్వతమ్మ మరణ వార్త తెలియగానే చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మామహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, జడ్పిటిసి నీరటి తన్వీరాజు ముదిరాజ్, ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి సర్పంచ్‌లు దేవరకొండ రమేష్ యాదవ్, వట్టేల సతీష్ యాదవ్, కొత్త మాధవి యాదగిరి రెడ్డి, మహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు చెన్నం అశోక్, మేకల వెంకటేష్ ముదిరాజ్, కుమార్, అజయ్, అమృత రెడ్డి, పట్టణ ప్రముఖులు కొలను రమణారెడ్డి, పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, కె. శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, తోకల మురళి యాదవ్, సింగిల్ విండో చైర్మన్ బురుకుంట సతీష్ దవణాకర్ గౌడ్, నాయకులు కాసుల చంద్రశేఖర్ గౌడ్, నందరాజ్ గౌడ్, పో రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యానందం, ఈరే కార్ శివాజీ, రాజశేఖర్ గౌడ్, తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై పార్వతమ్మకు నివాళులర్పించారు. అనంతరం రంజిత్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు.

## రాజేందర్ రెడ్డిని పరామర్శించిన సునీత మహేందర్ రెడ్డి



**ధారూర్ జూన్13, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని ఎబ్బనూరు మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి తల్లి ఇటీవల మరణించడంతో మంగళవారం దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరైనారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజేందర్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ల పల్లి రమేష్, వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు వడ్ల నందు, మండల వైస్ ఎంపిపి విజయ నాయక్, మండల బిఆర్ఎస్ నాయకులు ఎంపిటిసి రవి, శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, నాయకులు యూసుఫ్, ఫజిల్, బిఆర్ఎస్ నాయకులు, ఆర్ కె. కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా దేవతా విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం

**బొంరాస్‌పేట్, జూన్13, ప్రభాతవార్త ః** బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలో సోమవారం నుండి బుధవారం వరకు ఆంజనేయస్వామీ ధ్వజస్థాంభం, విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పంతులు జ్యోషి సత్యనారయణ రావు, నిర్వహకులు, గ్రామప్రజలు, పెద్దలు తెలిపారు. ఈ ఉత్సవాల్లో మొదటి రోజు సోమవారం నాడు ఉదయం మహగణపతిపూజతో ప్రారంభమై, నవగ్రహ హోమములు, ప్రతి ఇంటి నుండి బిందెలతో నీళ్ల తీసుకువచ్చి జలాదివాసము మంద్రపుష్పం మంగళ నిరాజనం నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. రెండవ రోజు మంగళవారం ఉదయం 6గంటలకు సుప్రభాతం వేద పారాయణం, 7గంటలకు ఆలయ ప్రవేశం మూర్తులకు పంచామృత స్నానము, సార్వతోభద్ర మండప సహితసర్వదేవత వాహనము, మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సాయంత్రం 6గంటలకు విగ్రహాలకు ధ్యానధివాసం, పుష్పఫల ధనాధివాసములు, మంత్రపుష్పం, మంగళహారతులు కార్యక్రమానికి గ్రామప్రజలు, పెద్దలు, మహిళాలు, యువకులు, పాల్గోనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పుమళ్ళ గ్రామప్రజలు, పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు, పూజారులు శ్రీనివాస్ చారి, బ్రహ్మాచారితదితరులు పాల్గొన్నారు.

**-నేడు ధ్వజస్థంభం ప్రతిష్టాపన కార్యక్రమం ః**
ఆంజనేయ స్వామీ దేవాలయం అవరణలో బుధవారం నాడు ధ్వజస్థంభం, నవగ్రహాలు, నాభిశిల, నాగులు, నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధికసంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని వారు కోరారు.


ధ్వజస్థంభంకు జలాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు.

## ఎడ్‌సెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన తాండూరు విద్యార్థి


విద్యార్థిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**తాండూరు, జూన్ 13, ప్రభాతవార్త :**
వివిధ యూనివర్సిటీల పరిధిలో రెండేళ్ల బీఈడీ కోర్సులో ప్రవేశానికి గత నెల నిర్వహించిన తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలలో వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన విద్యార్థి స్టేట్ టాపర్‌గా నిలిచింది. సోమవారం విడుదలైన బీఈడీ ప్రవేశ ఫలితాల్లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. తాండూరు పట్టణంలోని గ్రీన్ సిటీ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు గొల్ల మొగులప్ప కుమార్తె గొల్ల వినీష స్థానికంగా పట్టణంలోని సింధూ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతోంది. గత నెల మే 18న బీఈడీ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో వినీష రాష్ట్రంలోనే తొలి ర్యాంకు సాధించారు. ఫలితాలలో వినీషకు 150మార్కులకు గాను 117.4 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. వినీష రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పట్ల కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. మరోవైపు వినీష రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించడంతో తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వినీషను అభినందించి ఘనంగా సన్మానించారు. మునుముందు మరిన్ని ఉన్నత శిఖరాలను సాధించాలని ఆకాంక్షించారు

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే


సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**దౌల్తాబాద్, జూన్ 13 ( ప్రభాతవార్త )ః** దౌల్తాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 7మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మంగళవారం కొడంగల్‌లో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మొత్తం రూ.4 లక్షల 12వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఎంతో భరోసా ఇస్తుందన్నారు. కార్యక్రమంలో కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాత మోహన్‌రెడ్డి, ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, సీనియర్ నాయకులు బాయిరెడ్డి నరోత్తంరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనలు అందించాలి

**-ఎంపిటిసి పడగల్ల అంబరయ్య**


పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న యంపిటిసి, ఎస్ఎంసి చైర్మెన్

**పెద్దేముల్, జూన్ 13, ప్రభాతవార్త:** ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా భోధనలను అందించాలని యంపిటిసి పడగల్ల అంబరయ్య, ఎస్ఎంసి చైర్మెన్ ఎల్లారెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను వారు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, మంచి భోజనంతో పాటు మౌళిక వసతులు కల్పించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దిశగా కృషిచేయాలని అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్ళె భాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శాంతప్ప, ఉపాధ్యాయులు ద్యావరి నరేందర్‌రెడ్డి, సంద్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ పేరుతో విగ్రహాలను పక్కకు నెట్టే ప్రయత్నం సరైంది కాదు


వీరాంజనేయస్వామి ఆలయం దగ్గర విలేకరులతో మాట్లాడుతున్న యువకులు

**దౌల్తాబాద్, జూన్ 13 ( ప్రభాతవార్త )ః**
మైనింగ్ పేరుతో విగ్రహాలను పక్కకు నెట్టే ప్రయత్నం సరైంది కాదని గ్రామస్థులు, యువకులు ఆరోపించారు. దౌల్తాబాద్ గ్రామంలో శంకరగల్లు దగ్గర వెలిసిన వీరాంజనేయస్వామి విగ్రహన్ని పూర్వీకులు ప్రతిష్ఠించినట్లు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ అప్పటి పెద్దలు కానీ, ఇప్పుడున్న పెద్దలు గుట్టను తరలిస్తూ మైనింగ్ పేరుతో రాజకీయ అండదండలతో వీరాంజనేయస్వామి విగ్రహన్ని పక్కకు నెట్టివేసే ప్రయత్నంలో ఉన్నారని వాపోయారు. ఈ సందర్బంగా కుర్మాని దస్తప్ప, కుర్వ దస్తప్ప, వి. మైపాల్, యం. నరేశ్, కిష్టప్ప, నారాయణ, చెన్నప్ప, నవీన్ తదితరులు ఉన్నారు.

## గెలుపే ధ్యేయంగా క్రీడాకారులు ఆడాలి

**-మంత్రి మల్లారెడ్డి**

**మేడ్చల్, జూన్ 13, ప్రభాతవార్త ః**
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో కొనసాగుతున్న మల్లారెడ్డి ట్రోఫిలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొని ఫైనల్ మ్యాచ్‌ను మంగళవారం రాత్రి ప్రారంభించారు. గెలుపే ధ్యేయంగా ప్రతి క్రీడాకారులు ఆడాలని ఈ సందర్బంగా మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

**కోనాయిపల్లిలో వీది దీపాల ప్రారంభం**
మేడ్చల్ మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీది దీపాలను కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి మంగళవారం ప్రారంభించారు. అదే విదంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన నల్లపోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి